క్లుప్తంగా

యువజనోత్సవాలకు దరఖాస్తులు

కొణిజర్ల: 27వ జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీల్లో పాల్గొనే యువత దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ కె.మహాలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15 ఏళ్ల నుంచి 29 లోపు యువతీ యువకులు అర్హులన్నారు. జానపద నృత్యంలో సోలో డాన్స్, గ్రూప్ డాన్స్, జానపద గీతాల్లో సోలో, గ్రూప్ విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. వీటితో పాటు వ్యాసరచన, డిబెట్, ఫొటోగ్రఫీ, పోస్టర్ తయారీ, యువకృతి తదితర రంగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల యువతీ యువకులు ఈ నెల 21లోగా జిల్లా యువజన క్రీడల కార్యాలయం సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మంలో ఇవ్వాలన్నారు. పోటీలు ఖమ్మం భక్తరామదాసు కళా క్షేత్రంలో ఈ నెల 22న నిర్వహిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు డీవైఎస్ఓ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

టూ వీలర్ మెకానిక్స్ ఉపాధ్యక్షుడిగా కృష్ణారెడ్డి



సత్తుపల్లి: జిల్లా టూ వీలర్ మెకానిక్స్ ఉపాధ్యక్షుడిగా సత్తుపల్లికి చెందిన గువ్వల కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన టూ వీలర్ మెకానిక్‌ల ఆత్మీయ సమ్మేళనంలో ఈ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాజీ, మురళీ, భాస్కర్, సుధాకర్, చారి పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు

కారేపల్లి: కారేపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కందాల లిల్లి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20 నుంచి జనవరి 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

చర్చి అభివృద్ధికి విరాళం

తల్లాడ: మండలంలోని రామచంద్రాపురం చర్చి అభివృద్ధికి మంగళవారం రూ.5 వేలు విరాళంగా అందజేశారు. గ్రామానికి చెందిన సూదా అనంతరామయ్య, విజయలక్ష్మీ దంపతులు పాస్టర్ వెంకన్నకు నగదు అందజేశారు. సుంకర నాగేశ్వరరావు, రేగళ్ల రామారావు, సత్తెనపల్లి రమేష్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

తల్లాడ: మండలకేంద్రానికి చెందిన నాగపురి ప్రభాకర్‌కు చెందిన సెల్‌ఫోన్ ఆర్నెల్ల క్రితం ప్రయాణంలో పోగొట్టుకోగా స్థానిక పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఆఫోన్‌ను కనుక్కొని మంగళవారం ఎస్సై పి.సురేష్ ప్రభాకర్‌కు అప్పగించారు.

భద్రాచలానికి పాదయాత్ర



పాదయాత్రగా వెళ్తున్న భక్తులు

పెనుబల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గంపలగూడెం మండలం సత్యలంపాడు గ్రామానికి చెందిన 250 మంది శ్రీరామ భక్తులు సీతారాములను ఊరేగిస్తూ భద్రాచలం రామాలయానికి పాదయాత్రగా బయలేదేరారు. మంగళవారం వీరి పాదయాత్ర వీయంబంజర్‌కు చేరడంతో గ్రామానికి చెందిన శ్రీరామ ఆంజనేయస్వామి కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాల్లో సీతారాముని విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు.

పరామర్శ



నివాళులర్పిస్తున్న సండ్ర

తల్లాడ: మండలంలోని తెలగవరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన తేళ్లూరి తేజశ్రీ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మంగళవారం పరామర్శించారు. తేజశ్రీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో వైరా ఏఎంసీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, మువ్వా మురళి, జోన్‌చైర్మన్ కేతినేని చలపతిరావు, సర్పంచ్ తేళ్లూరి కృష్ణయ్య పాల్గన్నారు.

న్యూమోనియాపై జాగ్రత్తలు పాటించాలి

తల్లాడ: చిన్న పిల్లల్లో వచ్చే న్యూమోనియా వ్యాధిపై తగు జాగ్రత్తలు పాటించాలనీ మండల వైద్యాధికారి రత్న మనోహర్ అన్నారు. తల్లాడ మండలంలో పలు గ్రామాల్లో మంగళవారం న్యూమోనియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్త్ సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, భాస్కర్, మేరమ్మ, భద్రమ్మ, వసంతకుమారి, తదితరులు పాల్గొన్నారు.

దాచాపురం శివారులో రహదారి పైనే ఆరబోసిన ధాన్యం



రోడ్లే.. కల్లాలై..

రహదారులపైనే ధాన్యం ఆరబోత

- వేధిస్తున్న స్థలాల కొరత
- ఇక్కట్లు పడుతున్న రైతులు
- ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి

వైరారూరల్: ఆరుగాలం కష్టపడి పంట పండించుకునే రైతులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పంటను సాగు చేయడం ఒక ఎత్తయితే.. దిగుబడులను కాపాడుకుని విక్రయించుకోవడం మరో ఎత్తవుతోంది. ఈ మేరకు రైతులు సాగు చేసిన ధాన్యాన్ని విక్రయించుకునేందుకు నానా తిప్పలు పడుతున్నారు. కోతల అనంతరం అధికారులు సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నప్పటికీ స్థలాల కొరత వేధింస్తుండటంతో రహదారులను ఆశ్రయిస్తూ ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్నారు. గత ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసి కల్లాలు నిర్మించుకున్న రైతులకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా నిధులు విడుదల చేస్తామని తెలిపినప్పటికీ స్థలాల కొరతతో పాటు రూ. 50 నుండి 80 వేల వరకు ఖర్చు వస్తుండటంతో రైతులు ఎవరూ ముందుకురాలేదు.

వేధిస్తున్న స్థలాల కొరత..

వానాకాలం సీజన్‌లో రిజర్వాయర్ ఆయకట్టు కింద సుమారు 19 వేల ఎకరాల మేరా వరిసాగు చేశారు. సాగు చేసిన గ్రామాల్లో ఇప్పటికే కోతల పనులు సగం మేరా ముగించుకుని ధాన్యాన్ని విక్రయించుకునే పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. కానీ అధికారులు, సొసైటీ నిర్వాహకులు తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకుని ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు తేమశాతాన్ని తగ్గించేందుకు తీవ్రఇక్కట్లు పడుతున్నారు. ఆయా గ్రామాలలోని కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఆరబెట్టుకునేందుకు తగిన స్థలం లేకపోవడంతో రైతులు అసహనానికి గురవుతున్నారు. సొసైటీలో కాకుండా దళారులకు ధాన్యాన్ని విక్రయించుదాం.. అంటే తగిన ధర పలకదు. సొసైటీలో అమ్ముకునేందుకు తేమశాతం సరిపడా ఉండకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

రోడ్లపైనే ఆరబోత, విక్రయాలు..

తేమశాతం తగ్గించుకునేందుకు ప్రత్యామ్నాయం లేక ధాన్యాన్ని రహదారుల వెంబడి ఆరబెట్టుకుంటూ కష్టాలు పడుతున్నారు. స్టేజీ పినపాక నుంచి దాచాపురం వరకు ఖరీఫ్, రబీ సీజన్‌లలో రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టుకోవడం ఏళ్ల తరబడి ఆనవాయితీగా వస్తూనే ఉంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ధాన్యం ఆరబెట్టడం.. రాత్రి పట్టాలు కప్పి వెళ్తున్నారు. అదే విధంగా ధాన్యాన్ని బస్తాల్లో నింపడం కాంటాలు వేయడంతో పాటు గిడ్డంగుల సంస్థలకు, మిల్లర్లకు ధాన్యం విక్రయించేందుకు కాంటా వేసిన ధాన్యాన్ని లారీలలో ఎక్కించడం వంటి పనులు మొత్తాన్ని రైతులు రహదారుల పైనే నిర్వహిస్తున్నారు. దీనికి తోడు ధాన్యాన్ని రవాణా చేసుకునేందుకు లారీల కొరత ఏర్పడితే కాంటా వేసిన ధాన్యం వారాల తరబడి రోడ్ల పైనే నిలిచిపోతున్నాయి. ఇదే తరుణంలో ప్రకృతి కన్నెర చేసి గాలి దుమ్ములతో కూడిన అకాల వర్షాలు వస్తే.. పండించిన పంటకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు రహదారులపై ధాన్యం ఆరబోస్తుండడంతో పెద్ద వాహనాల రాకపోకలకు ఆటంకాలు ఏర్పాడి ట్రాఫిక్ సమస్యలు సైతం తలెత్తుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన చోట ధాన్యం ఆరబెట్టుకునేందుకు స్థలాన్ని కేటాయించాలని కోరుతున్నారు.



లారీలో ధాన్యం బస్తాలు ఎక్కిస్తున్న దృశ్యం



తూర్పార పడుతున్న రైతు

ధాన్యం ఆరబెట్టడం సమస్యగా మారింది



కేంద్రాల్లో ధాన్యం తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకుని కొనుగోలు చేస్తున్నారు. దీంతో ధాన్యం ఆరబెట్టుకోవడం సమస్యగా మారింది. కొనుగోలు కేంద్రాల వద్ద తగిన స్థలం లేకపోవడంతో రహదారుల పైనే ధాన్యాన్ని ఆరబెట్టుకుని పడిగాపులు గాయాల్సి వస్తుంది. అధికారులు చొరవ తీసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయాలి.

– సామల నర్సిరెడ్డి, రైతు, దాచాపురం

కల్లాల నిర్మాణానికి అధిక ఖర్చు..



గత ప్రభుత్వంలో అధికారులు కల్లాల నిర్మాణంపై అవగాహన కల్పించినా నిర్మించుకునేందు రూ. 50 నుండి రూ. 80 వేలు ఖర్చు అవుతుందని తెలిపారు. కల్లాలు నిర్మించుకున్న రైతుకు నిధులు అందిస్తామని తెలిపిన అసలే అధిక పెట్టుబడులు, ఆశించిన స్థాయిలో దిగుబడులు రాకపోవడంతో రైతులు కల్లాల నిర్మాణానికి సాహసించకుండా రహదారుల మీదనే ధాన్యం ఆరబెడుతున్నాం.

– ముక్కార పుల్లారెడ్డి, రైతు, దాచాపురం

సమస్యల పరిష్కారానికే విద్యుత్ కోర్టు



మాట్లాడుతున్న వేణుగోపాలచారి

వేంసూరు: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికే సమస్య పరిష్కార వేదిక ఏర్పాటు చేసినట్లు వినియోగదారుల ఫోరం సంఘం చైర్‌పర్సన్ వేణుగోపాల చారీ అన్నారు. వేంసూరు, సత్తుపల్లి, రాయుడుపాలెం, గంగారం సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కార వేదిక మర్లపాడులోని విద్యుత్ సెక్షన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యుత్ సంస్థలు అందిస్తున్న సేవలు వినియోగదారులకు నిర్ణీత కాలంలో అమలు జరిగేలా చూడడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. మండలంలో వినియోగదారుల నుండి 12 దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు అందించే సబ్సిడీలపై అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చరందాస్, నరేందర్, డీఈ రాములు, ఏడీఏ ప్రసాద్‌బాబు, ఈఏలు అంకుర్‌రావు, అనిల్, శరత్, సుజాత, ఏఓలు నరేష్, వెంకట్, రాజారావు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి కృషిచేయాలి



మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్

చింతకాని: రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పాలడుగు భాస్కర్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలకులు మోసపూరిత హామీలు, అహంకార ధోరణి వల్లే అధికారాన్ని కోల్పోయిందన్నారు. గ్రేస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సర్వేచేయని పోడు భూములకు సర్వే చేయించి పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుల పొన్నం వెంకటేశ్వరావు, మండల కార్యదర్శి గోపాలరావు, వత్సవాయి జానకిరాములు, కృష్ణమూర్తి, బసవయ్య, వీరబాబు, రాము, గోపయ్య, ఉపేందర్, రమణ, యజ్ఞనారాయణ పాల్గొన్నారు.

ధనుర్మాస పూజలు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని శ్రీ గీత జ్ఞానమందిరంలో గల శ్రీపార్థసారథిస్వామి వారి ఆలయంలో మంగళవారం భక్తులు ధనుర్మాస పూజలు నిర్వహించారు. ఏపూరి పురిషోత్తం, తాటికొండ వెంకటేశ్వరరావు, నాగుబండి భాస్కర్‌రావు, నడిపల్లి సత్యావతి, కొనకళ్ల శారద, కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ ప్రారంభం

సత్తుపల్లిరూరల్: కిష్టారంలోని మదర్‌థెరిస్సా కాలనీలో మహిళలకు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యాన ఉచిత టైలరింగ్ శిక్షణా తరగతులను కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఎం.మధురవాణి షాలేంరాజు మంగళవారం ప్రారంభించారు. చాముండేశ్వరి, సర్పంచ్ చెట్టుమాల రేణుక ఈశ్వర్, పద్మజారాణి, సీనియర్ పీఓ విజయ్ సందీప్, కో ఆర్డినేటర్ సాగర్ పాల్గొన్నారు.

కుట్టుమిషన్ల పంపిణీ



కుట్టుమిషన్లతో మహిళలు

కారేపల్లి: మండలంలోని పేరుపల్లి గ్రామంలో ఎన్‌ఆర్‌ఐ దుర్గరాజ్‌కుమార్ సహకారంతో కారేపల్లి పోలీసులు ఆరుగురు మహిళలకు కుట్టు మిషన్లు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావులు మాట్లాడుతూ.. శిక్షణ పొందిన మహిళలకు వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరిన్ని కుట్టు మిషన్లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు, వార్డు సభ్యులు పెద్ద బోయిన సురేష్, సంతగుడి మాజీ చైర్మన్ మల్లేల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నలుగురి బైండోవర్

కల్లూరు రూరల్: కల్లూరు మండలంలోని గనియాతండా, హనుమాతండాల్లో అక్రమంగా నాటుసారా తయారు చేస్తున్న నలుగురిని ఎక్సైజ్ అధికారులు బైండోవర్ చేశారు. మంగళవారం చేపట్టిన తనిఖీల్లో నాటుసారా తయారు చేస్తున్నట్లు తేలడంతో వీరిని తహసీల్దార్ పులి సాంబశివుడు ఎదుట బైండోవర్ చేశామని ఎక్సైజ్ ఎస్సై అల్లూరి సీతారామరాజు తెలిపారు. అలాగే, 50 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు.

వీయంబంజర్‌కు చేరిన అక్షింతలు



అక్షింతలు తీసుకొస్తున్న భక్తులు

పెనుబల్లి : రామజన్మభూమి అయోధ్య నగరం నుంచి పూజాక్షింతలు వీయంబంజర్ చేరాయి. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య వారి నుంచి మంగళవారం అక్షింతల కలశం నివేదన పత్రాలు, రామమందిర నిర్మాణ ప్రతిలు స్థానిక అభయాంజనేయస్వామి దేవస్థానానికి చేర్చారు. జనవరి 1 నుండి 15 వరకు గ్రామగ్రామాన పూజాక్షింతలు పంపిణీ జరుగుతుందని జన జాగరణ కార్యక్రమంలో భాగంగా అంక్షితలు పంపించడం జరిగిందని రాష్ట్రీయ స్వయం సేవక్ భాగ ప్రముఖులు సూరి శివరామకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంగా గిరిజాపతిరావు, వంగా సురేష్, వంగా షణ్ముఖ, లైబ్రేరియన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



సత్తుపల్లిరూరల్: కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



కల్లూరు: శాంతినగర్‌లో..

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో అంబేడ్కర్‌నగర్‌లో తిరు హృదయ దేవాలయంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫాదర్లు కృప, విన్సెంట్‌లు క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపదేశి శారద, పాల్గొన్నారు.

కల్లూరు: మండలకేంద్రంలోని శాంతినగర్ యూఈఎమ్ చర్చ్‌లో తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బిషప్ ఎండి.సుదర్శనం, నాయకులు పసుమర్తి చందర్‌రావు, కొండూరు కిరణ్‌కుమార్‌లు హాజరై కేక్ కట్ చేసి ఇంటింటికీ తిరుగుతూ శుభాకాంక్షలు తెలిపారు. నిర్వాహకులు రెవరెండ్ మానుకొండ కిరణ్‌కుమార్, మాతిపోగు రమేష్, సతీష్, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, దావీదు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. పాఠశాల సూపరిండెంట్ కె.సరిత, బ్లూకోట్ కానిస్టేబుల్ ఉపేందర్ కృష్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన అధికారులు



ఎమ్మెల్యే మట్టా రాగమయిని సన్మానిస్తున్న సింగరేణి జీఎం ఎం.షాలేంరాజు

సత్తుపల్లిరూరల్: సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం ఎం.షాలేంరాజు, ఎస్‌ఓటు జీఎం జీవీ కోటిరెడ్డి, జేవీఆర్ ఓసీ ఎస్.వెంకటాచారిలు క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ తారియా పాల్గొన్నారు.

భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిని మధ్యాహ్నభోజన కార్మికులు కలుసుకొని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, కె.బసవయ్య, టి.రామారావు, సీపీఐ మండల కార్యదర్శి టి.యోబు, రాఘవులు, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మహాదేవ లక్ష్మి, కుంట వెంకమ్మ, ఎస్‌కె.రహిమున్నీసా, పూచి సీత, జరీన, వెంకటలక్ష్మి, కృష్ణవేని, కనకదుర్గ, పి.జయమ్మ, రాఘవమ్మ తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు: సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిని సత్తుపల్లి క్యాంప్ ఆఫీసులో కల్లూరు మండల నాయకులు పెద్దబోయిన శ్రీనివాసరావు, ఉబ్బన గోపాలస్వామి, వేము దయాకర్‌లు కలిసి ఘనంగా సన్మానించారు. ఇటీవల తుఫాన్ ప్రభావంతో పంట తడిసి నష్ట పోయిన రైతుల సమస్యలను పరిష్కరించాలని, సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరారు.

ముస్తాబైన క్యాంప్ కార్యాలయం



సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం రంగులు అద్దుకొని ముస్తాబైంది. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ప్రస్తుతం ఆమె నివాసం నుంచే కార్యకలాపాలు సాగిస్తున్నారు. స్థానిక ద్వారకాపురి కాలనీలోని అధికారిక క్యాంప్ కార్యాలయాన్ని అప్పగించేందుకు రోడ్లు, భవనాల శాఖ అధికారులు సిద్ధం చేశారు. మంచి ముహూర్తం చూసుకొని కార్యాలయంలోకి ప్రవేశిస్తారని ఎమ్మెల్యే వర్గీయులు తెలిపారు.

కొత్త ఓటర్లను నమోదు చేయించండి



సత్తుపల్లిటౌన్: మాట్లాడుతున్న హరికిరణ్



కొణిజర్ల: మాట్లాడుతున్న తహసీల్దార్ హుస్సేన్

సత్తుపల్లిటౌన్: త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టాలని తహసీల్దార్ యోగీశ్వర్‌రావు, మాస్టర్ ట్రైనర్ హరికిరణ్ సూచించారు. స్థానిక జ్యోతి నిలయం పాఠశాలలో బూత్ లెవల్ అధికారులకు మంగళవారం జరిగిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడారు. ఓటర్ల జాబితాలో మరణించిన వారి వివరాలు ఉంటే తొలగించాలని, మార్పులు, చేర్పులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ శివ, డీటీ సుధీర్, సూపర్‌వైజర్లు నరేష్, జానిమియా, జయంత్, నాగు, హరిప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొణిజర్ల: త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొత్త ఓటర్‌నమోదు, ఓటరు బదిలీ తదితర ప్రక్రియ నిర్వహించడానికిగాను బూత్ లెవల్ ఆఫీసర్స్ (బీఎల్‌ఓ)లకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. మాస్టర్ ట్రైనీలు డి సత్యనారాయణ, హరిబాబు బీఎల్‌ఓలకు శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా తహసీల్దార్ తఫజల్ హుస్సేన్, ఎంపీఓ పి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. గతంలో దొర్లిన తప్పులను పునరావృతం కానివ్వకుండా జాగ్రత్తగా నిర్వహించాలన్నారు.

ప్రతీ ఒక్కరికి హక్కులపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న క్లబ్ కన్వీనర్ కృష్ణారావు

సత్తుపల్లి: వినియోగదారుల హక్కులపై ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్‌కుమార్ అన్నారు. కళాశాలలో మంగళవారం జరిగిన వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సులో మాట్లాడారు. వినియోగదారులు ప్రలోభాలకులోనై మోసపోకుండా ఉండాలన్నారు. వినియోగదారుల క్లబ్ కన్వీనర్ టి.కృష్ణారావు మాట్లాడుతూ... ప్రస్తుతం డిజిటల్ లావాదేవీలు, టెలిమార్కెటింగ్ పెరగటం వల్ల మోసాలు జరుగుతున్నాయని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అధ్యాపకులు సారంగపాణి, వీరన్న, రామచంద్రరావు, చెన్నారావు, రాంబాబు, శ్రీధర్, శ్రీనివాస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక



కారేపల్లి: రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో ఐటీడీఏ అధికారులు, ఉపాధ్యాయ బృందం



మధిర: విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

మధిర: కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి పీట్ల మధును మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జై.దాస్ మాట్లాడుతూ... కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న మధు పాల్వంచలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచి అండర్–17 రాష్ట్ర స్థాయి జట్టుకి ఎంపిక అవటమే కాకుండా ఖమ్మం జిల్లా కబడ్డీ జట్టుకి కెప్టెన్‌గా ఎంపికయ్యాడన్నారు. అభినందించిన వారిలో ఎన్‌ఎస్ఎస్ పీవో బి.తారియా, అధ్యాపకులు పాల్గొన్నారు.

కారేపల్లి: ఇటీవల భద్రాద్రికొత్తగూడెం జిల్లా కిన్నెరసాని ఆశ్రమ పాఠశాల క్రీడా మైదానంలో ఐటీడీఏ భద్రాచలం పరిధిలోని జరిగిన జిల్లా స్థాయి క్రీడల్లో మండలంలోని గేటుకారేపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయుడు వి.నారాయణ తెలిపారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినిలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, టెన్నికాయిట్, చదరంగం, అథ్లెటిక్స్ జూనియర్, సీనియర్ విభాగాల్లో జరిగిన క్రీడల్లో తమ పాఠశాల నుంచి 16 మంది బాలికలు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ అజ్మీర సుష్మిత, పీడీ సీతారాములు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

'మైనార్టీ' విద్యార్థులు..

కొణిజర్ల: పాఠశాల క్రీడలు రాష్ట్ర స్థాయి పోటీలకు కొణిజర్ల మండలం అమ్మపాలెం పంచాయతీలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు అర్హత సాధించినట్లు ప్రిన్సిపల్ ఆర్.సైదులు తెలిపారు. చదరంగం అండర్ 14, అండర్ 17 విభాగాల్లో షేక్ మెహమ్మద్, జి.నిషిరాజ్, బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో షేక్ ఆదిల్ సోహెబ్, షేక్ అఫ్రోజ్‌లు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. ఈ నెల 24, 25 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎల్‌సీ జె.అరుణకుమారి, విజిలెన్స్ అధికారులు కె.సీతారాములు, జమీల్‌పాషా విద్యార్థులను అభినందించారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | ఖమ్మం-1 కె. సురేష్ - 90631 99777
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | మధిర వీరబాబు - 98498 64638
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

రవికుమార్ - 99499 27792
ఎన్. జయరాజు - 96528 68642